మెయిన్

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 8
సంచిక : 217
పేజీలు : 3

శనివారం 07.03.2026

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ




### 15ఏళ్ల యువతిపై...

# లైంగిక వేధింపులు?

## ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ట్రంప్‌పై ఆరోపణలు!

## వెలుగులోకి మరిన్ని కొత్త పత్రాలు



**టి మీడియా ,మార్చి 6 , ఢిల్లీ బ్యూరో**

ప్రపంచవ్యాప్తంగా సంచలనం రేపిన ఎప్‌స్టీన్ సెక్స్ కుంభకోణానికి సంబంధించిన కొత్త పత్రాలు మరోసారి చర్చకు దారితీశాయి. ఈ కేసుకు సంబంధించిన మరిన్ని ఫైళ్లను తాజాగా అమెరికా న్యా శాఖ (ఐఉజీ) విడుదల చేసింది. ఈ పత్రాల్లో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌పై తీవ్ర ఆరోపణలు ఉన్నట్లు వెల్లడవడంతో అమెరికా రాజకీయాల్లో మళ్లీ పెద్ద చర్చ మొదలైంది.న్యాయశాఖ విడుదల చేసిన తాజా పత్రాల ప్రకారం, ఒక మహిళ 2019లో ఎఫ్‌బీఐ అధికారులకు ఇచ్చిన ఇంటర్వ్యూలో కీలక ఆరోపణలు చేసింది. తాను 13 నుంచి 15 ఏళ్ల మధ్య వయసులో ఉన్న సమయంలో ఎప్‌స్టీన్ తనను న్యూయార్క్ లేదా న్యూజెర్సీ ప్రాంతాలకు తీసుకెళ్లి ట్రంప్‌కు పరిచయం చేశాడని ఆమె తెలిపినట్లు పత్రాల్లో పేర్కొన్నారు. ఆ తర్వాత ట్రంప్ తనపై లైంగిక వేధింపులకు పాల్పడ్డాడని ఆమె ఆరోపించింది.

**- 47 వేలకుపైగా పత్రాల విడుదల**

ఆమె వివరాల ప్రకారం, ట్రంప్ తనతో అసభ్యంగా ప్రవర్తించాడని, తనను బలవంతం చేయడానికి ప్రయత్నించాడని ఎఫ్‌బీఐ అధికారులకు తెలిపింది. ఆ సమయంలో తనను కాపాడుకోవడానికి ట్రంప్‌ను నోటితో కొరికినట్లు కూడా పేర్కొన్నట్లు పత్రాల్లో నమోదు చేశారు. ఆ ఘటన తర్వాత ఈ విషయాన్ని ఎవరికి చెప్పొద్దని తనకు మరియు తన కుటుంబ సభ్యులకు బెదిరింపు కాల్స్ వచ్చాయని ఆమె చెప్పినట్లు వెల్లడైంది. ఈ ఆరోపణలన్నీ 2019లో ఎఫ్‌బీఐ విచారణ సమయంలో నమోదు చేసిన ఇంటర్వ్యూలో భాగంగా ఉన్నట్లు న్యాయశాఖ అధికారులు పేర్కొన్నారు. అప్పట్లో సేకరించిన పలు ఫిర్యాదులు, ఇంటర్వ్యూలు, వాంగ్మూలాలను పరిశీలించిన తర్వాత మొత్తం 47 వేలకుపైగా పత్రాలను తాజాగా విడుదల చేసినట్లు తెలిపారు.అయితే ఈ కేసులోని కొన్ని పత్రాలపై భిన్నాభిప్రాయాలు కూడా ఉన్నట్లు అధికారులు చెప్పారు. గతంలో విడుదలైన కొన్ని ఎప్‌స్టీన్ ఫైళ్లలో ఈ మహిళ చేసిన ఆరోపణలు నిర్ధారణ కాలేదని, కొన్ని వర్గాలు వాటిని అసత్యంగా పేర్కొన్నాయని తెలిపారు. అందుకే ఆ వివరాలను మళ్లీ పరిశీలనకు పంపినట్లు పేర్కొన్నారు. అనంతరం తుది పరిశీలన పూర్తయిన తర్వాతే తాజా పత్రాలను ప్రజలకు అందుబాటులో ఉంచినట్లు న్యాయశాఖ వెల్లడించింది.

**- పారదర్శకంగా విడుదల చేయాలని డిమాండ్**

ఇదిలా ఉండగా, ఎప్‌స్టీన్ కేసుకు సంబంధించిన ఫైళ్లను డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం ఎలా నిర్వహిస్తోందన్న అంశంపై అమెరికాలో రాజకీయంగా తీవ్ర చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ప్రతిపక్ష డెమోక్రాటిక్ పార్టీ నాయకులు ఈ దర్యాప్తుపై సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. కేసుకు సంబంధించిన అన్ని వివరాలను ప్రభుత్వం పూర్తిగా వెల్లడించడం లేదని వారు ఆరోపిస్తున్నారు. డెమోక్రాట్ నేతల అభిప్రాయం ప్రకారం, ఎప్‌స్టీన్ కేసు చాలా పెద్ద అంతర్జాతీయ కుంభకోణం. ఇందులో ప్రభావవంతమైన వ్యక్తుల పేర్లు బయటకు వచ్చే అవకాశం ఉందని వారు చెబుతున్నారు. అందువల్ల ఈ కేసుకు సంబంధించిన ప్రతి పత్రాన్ని పారదర్శకంగా విడుదల చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.మరోవైపు ఈ ఆరోపణలను ట్రంప్ ఖండించారు. తనకు ఎప్‌స్టీన్ ఫైళ్లతో ఎలాంటి సంబంధం లేదని ఆయన గతంలో పలుమార్లు స్పష్టం చేశారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, తనపై వచ్చిన ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే ఎప్‌స్టీన్ కేసు ప్రపంచవ్యాప్తంగా భారీ సంచలనం సృష్టించింది. బాలికలను మోసం చేసి లైంగిక దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొన్న ఎప్?స్టీన్? 2019లో అరెస్టయ్యాడు. అదే ఏడాది జైలులో అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించడంతో ఈ కేసు మరింత వివాదాస్పదమైంది. ఎప్‌స్టీన్ కేసులో ప్రపంచవ్యాప్తంగా పలువురు ప్రముఖుల పేర్లు వినిపించాయి. రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, సినీ ప్రముఖులు ఇలా అనేక మంది పేర్లు ఈ కేసు చర్చల్లో వెలుగుచూశాయి. అయితే అందులో ఎవరి పాత్ర ఎంత అన్నది పూర్తిగా నిర్ధరణ కాలేదని విచారణ సంస్థలు అప్పట్లో పేర్కొన్నాయి.








# సోషల్ మీడియాపై బ్యాన్

- బడ్జెట్ ప్రసంగంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య
- రూ.4.48 లక్షల కోట్ల అంచనా వ్యయం




**టి మీడియా ,మార్చి 6 , బెంగుళూరు :**

కర్ణాటక సీఎం సిద్ధరామయ్య సంచలన ప్రకటన చేశారు. రాష్ట్రంలోని 16 ఏళ్లలోపు పిల్లల సోషల్ మీడియా వాడకంపై నిషేధం విధిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. పిల్లలు మొబైల్ ఫోన్ వ్యసనం బారినపడకుండా అడ్డుకోవడానికే ఈ ముందుజాగ్రత్త చర్యను చేపడుతున్నట్లు తెలిపారు. శుక్రవారం ఉదయం కర్ణాటక విధాన సౌధలో 2026-2027 ఆర్థిక సంవత్సరానికి రూ.4.48 లక్షల కోట్ల అంచనా వ్యయంతో రాష్ట్ర బడ్జెట్‌ను సీఎం సిద్ధరామయ్య ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, కేంద్ర ప్రభుత్వం కర్ణాటకకు అన్యాయం చేస్తోందని మండిపడ్డారు. భారత రాజ్యాంగం నిర్దేశించిన సమాఖ్య వ్యవస్థను కేంద్ర సర్కారు పాటించడం లేదన్నారు. విభిన్న సంస్కృతులకు నెలవైన భారతదేశం వికాస పథంలో పయనించాలంటే సహకార సమాఖ్య వ్యవస్థను పాటించాల్సిందేనని సిద్ధరామయ్య పేర్కొన్నారు. కర్ణాటక ప్రభుత్వ డిమాండ్లను పరిగణనలోకి తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.11జీ మోడల్ ఎకానమీ అనే వైవిధ్యమైన, బలమైన, సుస్థిర అభివృద్ధి నమూనాను కర్ణాటక రాష్ట్ర సర్కారు తయారు చేసిందన్నారు. వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉన్న 56,432 ఉద్యోగ ఖాళీలను భర్తీ చేసే ప్రక్రియను ఈ ఏడాది మొదలుపెట్టామని వెల్లడించారు. కోర్టు కేసుల వల్ల ఉద్యోగ భర్తీ ప్రక్రియలో జాప్యం జరుగుతున్నందున, అభ్యర్థులకు వయోపరిమితిలో ఐదేళ్ల సడలింపును ఇచ్చామన్నారు. సిద్ధరామయ్య రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం ఇది 17వ సారి. కర్ణాటకలో ఎక్కువసార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నేతగా ఆయన రికార్డును సొంతం చేసుకున్నారు. ఇక భారతదేశంలో ఎక్కువసార్లు రాష్ట్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నేతల జాబితాలో రెండో స్థానంలో నిలిచారు.

మిగతా 3లో..

# తక్కువ అంచనా వేయొద్దు

## అసలు దాడులు ఇప్పుడే మొదలుపెట్టాం : అమెరికా

**టి మీడియా ,మార్చి 6 , ఢిల్లీ బ్యూరో :**

ఇరాన్‌తో జరుగుతున్న యుద్ధం నుంచి వెనక్కి తగ్గేదే లేదని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ స్పష్టం చేశారు. అమెరికా సైనిక శక్తిని ఇరాన్ తక్కువ అంచనా వేస్తోందన్నారు. ఈ యుద్ధంలో అమెరికా నిలబడలేదని ఇరాన్ అనుకుంటోందని, తాము అసలు పోరాటాన్ని ఇప్పుడే మొదలుపెట్టామని ఆయన పేర్కొన్నారు. ఇక గల్ఫ్ ప్రాంత సముద్ర జలాల్లో అమెరికా నౌకా దళాలు వెనక్కి జరుగుతున్నాయనే ప్రచారాన్ని యూఎస్ సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) ఖండించింది. యావత్ ఇరాన్ నేవీని సముద్రంలో ముంచేసే వరకు తమ మిషన్ ఆగదని తేల్చి చెప్పింది. గత 72 గంటల్లో ఇరాన్‌లోని దాదాపు 200 లక్ష్యాలపై అమెరికా బాంబర్ ఫోర్స్ వైమానిక దాడులు చేసిందని సెంట్‌కామ్ వెల్లడించింది. బి-2 స్పిరిట్ బాంబర్ విమానాల నుంచి కేవలం ఒక గంట వ్యవధిలోనే 2వేల పౌండ్ల (907 కేజీల) బరువున్న డజన్ల కొద్దీ పెనెట్రేటర్ బాంబులను బాలిస్టిక్ మిస్సైల్ లాంచ్ ప్యాడ్లపై వేశామని పేర్కొంది. దీంతో ఇరాన్ సైన్యపు మిస్సైల్, డ్రోన్ దాడి సామర్థ్యం బలహీనపడిందని తెలిపింది.



**దీర్ఘకాలం పాటు యుద్ధం చేసేందుకూ రెడీయే**

అమెరికా రక్షణమంత్రి అమెరికా సంకల్పం ఎంత బలమైందో ఇరాన్ అర్థం చేసుకోలేకపోతోందని అమెరికా రక్షణ మంత్రి పీట్ హెగ్సెథ్ అన్నారు. ఇరాన్‌పై తమ సైనిక చర్యను బలంగా కొనసాగిస్తామని ఆయన స్పష్టం చేశారు. వాషింగ్టన్‌లో విలేకరుల సమావేశం వేదికగా పీట్ హెగ్సెథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. అమెరికాను ఇరాన్ నేతలు, ఐఆర్‌జీసీ తక్కువ అంచనా వేస్తున్నాయని ఆయన చెప్పారు. తమ సంకల్పానికి కట్టుబడి ఉంటామని, ఇరాన్‌పై పోరాటాన్ని కొనసాగిస్తామని వెల్లడించారు. పూర్తి శక్తితో అమెరికా ఇప్పుడే దాడులను మొదలుపెట్టిందన్నారు. ఒకవేళ అవసరమైతే దీర్ఘకాలం పాటు ఈ యుద్ధాన్ని చేసేందుకూ అమెరికా సన్నద్ధమై ఉందని పేర్కొన్నారు. ఇరాన్ దాడుల నేపథ్యంలో అరబ్ దేశాల నుంచి అమెరికాకు శరణార్థులు క్యూ కట్టే ఛాన్స్ ఉందనే ప్రచారం జరుగుతోంది. అయితే అరబ్ శరణార్థులకు అమెరికాలో ఆశ్రయాన్ని కల్పించే ఎలాంటి ప్రణాళికలూ ప్రస్తుతానికి తమకు లేవని అమెరికా రక్షణ మంత్రి తేల్చి చెప్పారు.

**ఇరాన్ యుద్ధనౌకను పేల్చేశాం : యూఎస్ సెంట్‌కామ్**


డ్రోన్లను తరలిస్తున్న ఇరాన్ యుద్ధనౌకను పేల్చేశామనీ అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) వెల్లడించింది. దీనికి సంబంధించిన వీడియోతో ఒక ట్వీట్ చేసింది. ఆ ఇరాన్ నౌక చూడటానికి రెండో ప్రపంచ యుద్ధ కాలపు విమాన వాహక నౌకలా ఉందని, తమ దాడితో దానిలో మంటలు, పొగలు వ్యాపించాయని తెలిపింది. గల్ఫ్ సముద్ర జలాల్లోని అమెరికా సేనలు వెనక్కి తగ్గడం లేదని సెంట్‌కామ్ స్పష్టం చేసింది. ఇరాన్ నౌకలన్నీ ముంచేసే మిషన్‌లో మున్ముందుకే దూసుకెళ్తున్నామని వెల్లడించింది.

**ఇరాన్ మిస్సైల్ దాడులు 90 శాతం, డ్రోన్ దాడులు 83 శాతం డౌన్**

"మేం గత 72 గంటల్లో ఇరాన్‌లోని 200 టార్గెట్లపై దాడులు చేశాం. ఇప్పటిదాకా 30 ఇరాన్ నౌకలను ధ్వంసం చేశాం. ఈ దాడుల ఎఫెక్ట్‌తో బాలిస్టిక్ మిస్సైళ్లతో ఇరాన్ చేసే దాడుల సంఖ్య 90 శాతం తగ్గిపోయింది. ఇరాన్ డ్రోన్ దాడులు కూడా 83 శాతం తగ్గిపోయాయి. ఇరాన్ మిస్సైల్ కార్యక్రమాన్ని ధ్వంసం చేయడమే మా ప్రధాన లక్ష్యం. మాకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చెప్పింది కూడా ఇదే. అందుకే ఇరాన్ మిస్సైల్ తయారీ యూనిట్లపై ఎక్కువ ఎటాక్స్ చేస్తున్నాం. భవిష్యత్తులో మిస్సైళ్లు తయారు చేయలేని స్థితికి ఇరాన్ చేరాలి. అచ్చం ఇరాన్‌కు చెందిన ఒక డ్రోన్ డిజైన్‌తో మేం లూకాస్ అనే డ్రోన్లను తయారు చేశాం. ఇప్పుడు వీటిని కూడా ఇరాన్ ప్రజలపై దాడుల కోసం వినియోగిస్తున్నాం" అని అమెరికా సెంట్‌కామ్ కమాండర్ అడ్మిరల్ బ్రాడ్ కూపర్ పేర్కొన్నారు.

# ప్రజాపాలన - ప్రగతికి సరికొత్త బాట

- కార్యాచరణతో సత్ఫలితాలు సాధించాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి




**టి మీడియా, మార్చి 6, ఖమ్మం :**

ప్రజలకు మెరైన పాలన అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక' 99 రోజుల ప్రత్యేక కార్యాచరణను విజయవంతం చేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఖమ్మం ఐడీఓసీ సమావేశ మందిరంలో జిల్లా ఇన్-ఛార్జ్ మంత్రి వాకిటి శ్రీహరి ఆధ్వర్యంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.... క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని దిశానిర్దేశం చేశారు.

**- బాధ్యతను నిర్ధారించాలి**

మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో గతంలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణాల్లో చోటుచేసుకున్న లోపాలపై మంత్రి సుదీర్ఘంగా చర్చించారు. కొన్ని ప్రాంతాల్లో సరైన లెవల్స్ లేకపోవడం వల్ల మురుగునీరు నిలిచిపోయి ప్రజల ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇంజనీరింగ్ విభాగం అధికారులు ప్రత్యేకంగా సమావేశమై, ఎక్కడైతే నీరు ఆగుతుందో ఆ ప్రాంతాలను గుర్తించి తక్షణమే ద

మిగతా 3లో..

### సివిల్ సర్వీస్ ఫలితాల్లో

# తెలుగోళ్ల సత్తా



**టి మీడియా ,మార్చి 6 , హైదరాబాద్ బ్యూరో:**

యూపీఎస్సీ సివిల్ సర్వీసెస్ 2025 తుది ఫలితాలు విడుదలైన సంగతి తెలిసిందే. ఈ ఫలితాల్లో మొత్తం 958 మంది ఎంపికైనట్లు యూపీఎస్సీ వెల్లడించింది. ఇందులో జనరల్ కేటగిరీ నుంచి 317 మంది ఉండగా.. ఈడబ్ల్యూఎస్ నుంచి 104, ఓబీసీ నుంచి 306, ఎస్సీ కేటగిరీ నుంచి 158, ఎస్టీ కేటగిరీ నుంచి 73 మంది చొప్పున ఉన్నట్లు కమిషన్ పేర్కొంది. అయితే తాజా ఫలితాల్లో రెండు తెలుగు రాష్ట్రాల్లోని పలువురు అభ్యర్థులు సత్తా చాటారు. ముఖ్యంగా సివిల్స్? సాధించే లక్ష్యంతో ప్రిపేరయ్యే పేద కుటుంబీకులకు అండగా నిలిచేందుకు రాజీవ్ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తోన్న సంగతి తెలిసిందే.సింగరేణి సంస్థ అధ్వర్యంలో సివిల్స్ మెయిన్స్ పరీక్షలకు హాజరైన 202 మంది అభ్యర్థులకు రూ. లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించింది. రాజీవ్ సివిల్స్ అభయ హస్తం సాయం అందుకున్న అభ్యర్థుల్లో 51 మంది ఇంటర్వ్యూకు సెలెక్ట్ అయ్యారు. వీరిలో ఏకంగా 20 మంది సివిల్స్ తుది ఫలితాల్లో మంచి ర్యాంకులతో విజేతలుగా నిలిచి అందరినీ ఆశ్చర్యపరిచారు. తెలంగాణ రాష్ట్రం నుంచి మెయిన్స్ ఫలితాల్లో విజయం సాధించిన అభ్యర్థులందరికీ ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ పరీక్షల్లో అభ్యర్థులు సాధించిన మార్కులను 15 రోజుల్లోగా యూపీఎస్సీ వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచుతామని కమిషన్ పేర్కొంది.జశ్వంత్ చంద్ర 23వ ర్యాంకు,సృజన 55వ ర్యాంకుభానోత్ లక్ష్మీ రచన 178వ ర్యాంకు,డీఎస్‌కే ప్రచేత్ 193వ ర్యాంకు,ఎస్ వర్షిత్ రెడ్డి 259వ ర్యాంకు,ఎం.పవన్‌కుమార్ రెడ్డి 297వ ర్యాంకు,,గుమ్మల శ్వేత 573వ ర్యాంకు,పల్లి ప్రమోద్ విష్ణు 640వ ర్యాంకు,గుమ్మల విజయసింహారెడ్డి 682వ ర్యాంకు,పోతుపురెడ్డి భార్గవ్ 738వ ర్యాంకు,పుడారి రాహుల్ 748వ ర్యాంకు, కుమ్మరి శ్రవణ్‌కుమార్ 768వ ర్యాంకు,అనిరుధ్ కత్తిమాని 786వ ర్యాంకు, కోరపోతుల శ్రీకర్‌రాజు 806వ ర్యాంకు,ఇస్లావత్ శ్రీరామ్ హర్ష 823వ ర్యాంకు, కట్టా ప్రత్యూష 908వ ర్యాంకు,గోగుల రాజశేఖర్ 920వ ర్యాంకు,గుగులోతు జితేందర్ నాయక్ 939వ ర్యాంకు.



### అమెరికా అనుమతితోనే

# చమురు కొనాలా...?

- ఎంతకాలం బ్లాక్ మెయిల్
- కేంద్రానికి కాంగ్రెస్ ప్రశ్నలు

**టి మీడియా ,మార్చి 6 , ఢిల్లీ బ్యూరో :**

భారత్ రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడానికి అమెరికా 30 రోజుల మినహాయింపు ఇవ్వడంపై కాంగ్రెస్ తీవ్ర విమర్శలు గుప్పించింది. దేశ స్వావలంబన, సార్వభౌమాధికారంపై ప్రశ్నలు లేవనెత్తుతూ కేంద్ర ప్రభుత్వాన్ని కాంగ్రెస్ నేతలు నిలదీశారు. అమెరికా అనుమతి లేకుండా భారత్ తన ఇంధన అవసరాల కోసం నిర్ణయాలు తీసుకోలేదా? అని వారు ప్రశ్నించారు.

**ట్రంప్ కొత్త ఆట**

కాంగ్రెస్ ఎంపీ జైరాం రమేశ్ ఈ అంశంపై సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ అమెరికాపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అమెరికా ప్రభుత్వం భారత్‌కు 30 రోజులపాటు రష్యా చమురు కొనుగోలు చేయడానికి మినహాయింపు ఇచ్చిన విషయాన్ని ప్రస్తావిస్తూ ఇది, అమెరికా బ్లాక్‌మెయిల్?లా కనిపిస్తోందని పేర్కొన్నారు. అమెరికా ఆర్థిక మంత్రి ప్రకటించిన వేవర్‌పై ఆయన స్పందిస్తూ ఒక చిన్న కవితా

మిగతా 3లో..

# భాగ్యనగరంపై బీజేపీ గురి

- చేసిన కమలనాథుల మాస్టర్ ప్లాన్

**టి మీడియా ,మార్చి 6 , హైదరాబాద్ :**
పంచాయతీ, పురపాలిక ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించిన బీజేపీ పార్టీ భాగ్యనగరంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. గ్రేటర్? పరిధిపై కాషాయ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా కమలం పార్టీ మాస్టర్? ప్లాన్? సిద్ధం చేస్తోంది. పాత కమిటీలకు చెక్? పెట్టి, కొత్త కమిటీలకు గ్రీన్? సిగ్నల్? ఇచ్చేందుకు సిద్ధమైంది. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఏర్పాటు చేసిన నగరంలోని మూడు కార్పొరేషన్లకు అధ్యక్షులను నియమించాలని యోచిస్తోంది.

**మూడు కార్పొరేషన్లే లక్ష్యంగా**
తెలంగాణలో అధికారమే లక్ష్యంగా పెట్టుకుని పని చేస్తున్న కమలనాథులకు రాష్ట్రంలో జరుగుతున్న ఎన్నికల్లో మంచి ఫలితాలే వస్తున్నాయి. 2018లో ఒక ఎమ్మెల్యే సీటుకే పరిమితమైన బీజేపీ, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో 8 సీట్లను కైవసం చేసుకుంది. ఆ తర్వాత ఐదు మాసాలకు జరిగిన లోక్?సభ ఎన్నికల్లో అధికార పార్టీతో సమానంగా 8 ఎంపీ సీట్లను సొంతం చేసుకుంది. రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక ఉపాధ్యాయ, ఒక పట్టభద్రుల స్థానాల్లో విజయం సాధించి అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెక్? పెట్టింది. ఇటీవల కాలంలో జరిగిన పంచాయతీ, పురపాలిక ఎన్నికల్లో బీజేపీ సత్తా చాటింది.కరీంనగర్? కార్పొరేషన్?తో పాటు నారాయణపేట మున్సిపాలిటీపైన కాషాయ జెండా ఎగురవేసింది. అనేక మున్సిపాలిటీల్లో ప్రాతినిధ్యం



దక్కించుకుంది. ఇక ఇదే ఉత్సాహంతో గ్రేటర్?లోని మూడు కార్పొరేషన్లను కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకుంది. అందుకు అనుగుణంగా వ్యూహాలు రచిస్తోంది. ఈ మూడు కార్పొరేషన్లలో సంస్థాగత మార్పులకు శ్రీకారం చుట్టాలని భావిస్తోంది.

**కార్పొరేషన్లకు అధ్యక్షుల నియామకం**
గతంలో జరిగిన జీహెచ్?ఎంసీ ఎన్నికల్లో 150 డివిజన్లకు 48 డివిజన్లను కైవసం చేసుకుంది బీజేపీ. ఆ నాటి బీఆర్?ఎస్? ప్రభుత్వానికి చెమటలు పట్టించింది. త్వరలో నగరంలో జరగబోయే మూడు కార్పొరేషన్? ఎన్నికలను బీజేపీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఈ మూడు కార్పొరేషన్? పీఠాలను దక్కించుకుని 2028లో జరిగే శాసనసభ ఎన్నికల్లో సునాయసంగా విజయం సాధించేలా పార్టీ సంస్థాగత మార్పులకు ప్లాన్? చేస్తోంది.

**మూడు కీలక కమిటీలు**
బీజేపీకి ఉమ్మడి హైదరాబాద్?, రంగారెడ్డి కలుపుకుని సంస్థాగతంగా 8 జిల్లాలుగా విభజించుకున్నారు. ఈ 8 జిల్లాలకు అధ్యక్షులు పని చేస్తున్నారు. కార్పొరేషన్ల ఏర్పాటుతో జిల్లా పరిధి, సరిహద్దులకు సంబంధించి అనేక సమస్యలు తలెత్తే అవకాశం ఉండటంతో ప్రస్తుతం ఉన్న ఎనిమిది జిల్లాల వ్యవస్థకు స్వస్తి పలికి పార్టీ బలోపేతం, కార్పొరేషన్? పీఠాలే కైవసం లక్ష్యంగా ఈ మూడు కార్పొరేషన్లకు అధ్యక్షులను నియమించాలని ఆలోచిస్తోంది. దీంతో జీహెచ్?ఎంసీ, ఎంఎంసీ, సీఎంసీ ఇలా మూడు కీలక కమిటీలుగా విడిపోనుంది.జిల్లాల్లో కనీస కార్యాలయాలు లేవు : ఇప్పటివరకు ఉన్న ఎనిమిది జిల్లాల అధ్యక్షులు, కమిటీలు ఆశించిన స్థాయిలో ఫలితాలు లేవని అధిష్ఠానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ముఖ్యంగా హైదరాబాద్? సెంట్రల్? మినహా మిగిలిన జిల్లాలకు కనీసం కార్యాలయాలు కూడా లేకపోవడం, ఏ చిన్న సమావేశం పెట్టుకోవాలన్నా రాష్ట్ర కార్యాలయం వైపు చూడాల్సిన పరిస్థితి వస్తుందట. అంతేకాకుండా మేడ్చల్? అర్బన్? జిల్లా అధ్యక్షుడిని ఇప్పటి వరకు నియమించుకోలేదంటే ఈ పార్టీలో నేతల మధ్య ఆధిపత్య పోరు ఏ స్థాయిలో ఉందనేది అర్థం చేసుకోవచ్చని కాషాయ శ్రేణులు గుసగుసలాడుకుంటున్నాయి. కార్పొరేషన్లకు నూతనంగా నియమించే అధ్యక్షులకు రాష్ట్ర పార్టీ ఒక షరతు విధించాలని భావిస్తున్నట్లు సమాచారం. కార్పొరేషన్? అధ్యక్షుడి బాధ్యతలు తీసుకునే వారికి కార్పొరేటర్? టికెట్? ఆశించే ఛాన్స్? లేదు. కేవలం పార్టీ గెలుపు కోసమే పని చేయాలని నిబంధన పెట్టనుంది. సైనికుల్లాంటి నేతలకే ఈసారి కార్పొరేషన్? అధ్యక్షులుగా చోటు దక్కనుంది. ఈ ప్రక్షాళనతో బీజేపీ భాగ్యనగరంలోని మూడు కార్పొరేషన్లు కైవసం చేసుకుంటుందా లేదా అనేది వేచి చూడాలి.



## మనోవేదన స్వామివారి దయతో తీరింది

- కల్వకుంట్ల కవిత

**టి మీడియా ,మార్చి 6 , తిరుమల:**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితతిరుమలలో శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. కుటుంబసభ్యులతో కలిసి కవిత శ్రీవారి సేవలో పాల్గొన్నారు. తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ... నాలుగేళ్లుగా పడుతున్న మనోవేదన స్వామివారి దయతో తీరిందని చెప్పారు.సత్యం, న్యాయం, ధర్మం తనవైపు ఉందని చెబుతూ వస్తున్న మాట నిజమైందని కవిత వెల్లడించారు. మద్యం కేసులో ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు క్లీన్ చిట్ ఇవ్వడంతో శ్రీవారికి మొక్కులు చెల్లించుకునేందుకు కాలినడకన వచ్చానని వివరించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రజల పక్షాన రాజకీయ పార్టీ స్థాపించబోతున్నట్లు కవిత తెలిపారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆనందం, శాంతి, శ్రేయస్సు కోసం ప్రార్థిస్తున్నానని పేర్కొన్నారు.

## గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన విమానాలు రద్దు

**టి మీడియా ,మార్చి 6 , హైదరాబాద్:**



మధ్యప్రాచ్యంలో యుద్ధం వల్ల విమానాలు రద్దు అయ్యాయి. దీంతో ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన 12 విమానాలు రద్దు అయ్యాయి. గల్ఫ్ దేశాల నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు రావాల్సిన 12 విమానాలు రద్దు అయినట్లు అధికారులు ప్రకటించారు. ఖతార్, యూఏఈ, కువైట్, బెహ్రెయిన్, సౌదీఅరేబియా నుంచి రావాల్సిన, వెళ్లాల్సిన విమానరాకపోకలు రద్దు అయ్యాయి. ఇరాన్, ఇజ్రాయెల్, ఇరాక్, ఖతార్, బహ్రెయిన్, కువైట్, సిరియా అంతటా వైమానిక ప్రాంతాల మూసివేత ప్రాంతీయ రాకపోకలలో ఎక్కువ భాగాన్ని నిలిపివేసింది. పాక్షిక ఆంక్షలు యుఎఇ, సౌదీ అరేబియాలో కార్యకలాపాలను కూడా ప్రభావితం చేశాయి. ఫిబ్రవరి 28 నుండి 23,000 కంటే ఎక్కువ విమానాలు రద్దు చేయబడ్డాయని ఏవియేషన్ అనలిటిక్స్ సంస్థ సిరియం తెలిపింది.ఆ కాలంలో మధ్యప్రాచ్యానికి లేదా అక్కడి నుండి నడపాల్సిన దాదాపు 36,000 విమానాలలో సగానికి పైగా రద్దు అయ్యాయి. ఇరాన్ పై ఇజ్రాయెల్, అమెరికా దాడుల వల్ల కలుగుతున్న అంతరాయం ఎంతకాలం కొనసాగుతుందనేది విమానయాన సంస్థలు, విమానాశ్రయాలు, పర్యాటక రంగంపై పడే ప్రభావాన్ని నిర్ణయిస్తుందని ఫిచ్ రేటింగ్స్ తెలిపింది. ఈ వివాదం ఒక నెల కన్నా తక్కువ కాలం ఉంటుందని ఫిచ్ అంచనా వేస్తోంది.

## మార్గదర్శి బోర్డుల ఏర్పాటు

**టి మీడియా,మార్చి6, ధర్మారం:**



ప్రజా అవసరాలే లక్ష్యంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పీపుల్స్ యువసేన యూత్ అసోసియేషన్ ముందుంటోంది. పెద్దపల్లి జిల్లా, ధర్మారం మండల కేంద్రంలో శుక్రవారం పలు ప్రధాన కూడళ్లలో ప్రయాణికుల సౌకర్యార్థం దిక్సూచిఏర్పాటు చేశారు. మోడల్ స్కూల్ వద్ద 'రిక్వెస్ట్ బస్టాప్' బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పీపుల్స్ యువసేన అధ్యక్షుడు మేకల సంజీవ్ మాట్లాడుతూ.. విద్యార్థుల సౌకర్యార్థం సదరు పాయింట్ వద్ద బస్సులుఆపాలనికోరుతూ కరీంనగర్డిపోమేనేజర్కువిజ్ఞప్తిపత్రంఅందజేయనున్నట్లు తెలిపారు. అలాగే "పాఠశాలకు వెళ్లే దారిలో భయభ్రాంతులకు గురయ్యేలా నడి రోడ్డు పై కొంతమంది దిష్టి పదార్థాలు వేయడం సరికాదు అని ఇటువంటి మూఢనమ్మకాలు విద్యార్థుల మానసిక స్థితిపై ప్రభావం చూపుతాయి"అని వాటిని రోడ్లపైన వేయొద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజ్ కుమార్ ఈరవేణి,దాగేటి ప్రవీణ్ యాదవ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఉదయ్ యాదవ్,ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం,వార్డు సభ్యులు సదా వెంకటేష్, బొమ్మగాని సతీష్, పీపుల్స్ యువసేన ఉపాధ్యక్షులు తిరుపతి, జాయింట్ సెక్రటరీ దాసరి లక్ష్మణ్,సభ్యులు బైకని కొమురయ్య,వనం లక్ష్మణ్,అరుకుటి రాజ్ కుమార్,మేడవేని శ్రీనివాస్,గుమ్ముల రాజ్ కుమార్ తదితరులు పాల్గొని ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రమదానం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**టీ మీడియా, మార్చి 6, వనపర్తి బ్యూరో :**



ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వనపర్తి జిల్లా మహిళా డిగ్రీ కళాశాలలో చేపట్టిన సమాధానం కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి కళాశాల ఆవరణము చీపురుతో చీపురులతో శుభ్రం చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గురువారం రాత్రి రేవల్లి మండలం కొంకలపల్లి గ్రామానికి చెందిన ఆటో, ట్రాక్టర్ ఢీకొన్న రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతిచెంద మరో 8 మందికి తీవ్ర గాయాలైన సంఘటన చోటు చేసుకుంది.ఈ క్రమంలో శుక్రవారం హైదరాబాద్ నుంచి నేరుగా ఆసుపత్రికి చేరుకుని ప్రమాద బాధితులను ఆయన పరామర్శించారు.ప్రమాదానికి జరిగిన కారణాలను అడిగి తెలుసుకున్నారు. కొంకలపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ కురుమూర్తి తన కుటుంబ సభ్యులుతో జనుంపల్లిలోని మంత్రాలమ్మ అమ్మవారికి పూజలు చేసి తిరిగి వస్తున్న సమయంలోవీరి ఆటోనుట్రాక్టర్ ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో ఇద్దరు మృతిచెందగా మరో ఎనిమిది మందికి తీవ్ర గాయాలు అయ్యాయి మృతి చెందిన వారిలో వెంకటస్వామి, సుమిత్ర ఉన్నారని తెలిపారు మృతదేహాలను చూసిన అనంతరం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను సైతం పరామర్శించు నాణ్యమైన వైద్యం అందించాలని ఆసుపత్రి వర్గాలకు సూచించారు.మృతి చెందిన కుటుంబాలకు ప్రభుత్వపరమైన ఆర్థిక సహాయం అందిన చూస్తామని ఆయన చెప్పారు.

## చైన్ స్నాచింగ్ కలకలం..

- గొలుసు లాక్కెళ్లిన దుండగులు

**టి మీడియా ,మార్చి 6 హనుమకొండ :**



ఇంటి ముందు ముగ్గు వేస్తుండగా ఓ మహిళ మెడలో నుంచి.. బంగారు గొలుసు లాక్కొని ఇద్దరు దుండగులు బైక్పై పారిపోయారు.ఈ ఘటనతో బాధితురాలు మామిండ్ల నవ్య ఒక్కసారిగా దిగ్భ్రాంతికి గురయ్యారు. దొంగలను పట్టుకునేందుకు బైక్ వెనుక కొద్దిదూరం ఆమె పరిగెత్తింది. కానీ లాభం లేకుండాపోయింది. ఈ చోరీపై బాధితురాలు నవ్య.. పోలీసులకు ఫిర్యాదు చేసింది.సమాచారం అందుకున్న పోలీసులు.. ఘటనాస్థలికి చేరుకుని వివరాలను సేకరించారు. పరిసర ప్రాంతాల్లోని సీసీ టీవీ ఫుటేజీలను పరిశీలించారు. అందులో నవ్య మెడలో నుంచి గోల్డ్ చైన్ లాక్కెళ్లడం, వారి వెంట నవ్య పరిగెత్తడం స్పష్టంగా రికార్డయ్యాయి.

## పాలకవర్గాన్ని సన్మానించిన నరేందర్ రెడ్డి

**టీ మీడియా, మార్చి 6, సుల్తానాబాద్:**



పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీ పాలకవర్గాన్ని ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు, శుక్రవారం సుల్తానాబాద్ మున్సిపాలిటీ కార్యాలయం ఆవరణలో 99 రోజుల ప్రజా పాలన కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.నూతనంగా ఎన్నికైన చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలతతో పాటు కౌన్సిలర్లకు శుభాకాంక్షలు తెలియజేసి ఘనంగా సన్మానించారు. అలాగే మున్సిపల్ కమిషనర్ రమేష్ ను సన్మానించారు... అనంతరం నరేందర్ రెడ్డిని చైర్మన్, వైస్ చైర్మన్ తో పాటు కౌన్సిలర్లు ఘనంగా సన్మానించారు.

## తెలంగాణలో పెరిగిన ఎండ తీవ్రత

- 6 జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు



**టి మీడియా ,మార్చి 6 , హైదరాబాద్ బ్యూరో :**
తెలంగాణ రాష్ట్రంలో ఎండల తీవ్రత మార్చి నెల మొదటి వారంలోనే ప్రారంభమైంది. ఈ ఏడాదిలో తొలిసారి గురువారం ములుగు జిల్లాలోని మంగపేటలో గరిష్ఠంగా 39 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. ఆదిలాబాద్ అర్బన్, ఖమ్మం అర్బన్, ధర్మపురి ప్రాంతాల్లోనూ 38.9 డిగ్రీలు, మరో 14 జిల్లాల్లో 38.5 డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి.తెలంగాణ వ్యాప్తంగానూ ఎండ తీవ్రత మరింత పెరిగింది. మధ్యాహ్నం పూట ఆరు బయటకు వచ్చిన వారు తట్టుకోలేక వెంటనే నీడపట్టుకు వెళ్తున్నారు. రెండు రోజులుగా అనేక ప్రాంతాల్లో సాధారణం కన్నా 2.2 డిగ్రీల వరకు అధికంగా ఉష్ణోగ్రత నమోదవుతోంది. ఈరోజు 6 జిల్లాల్లో 40 డిగ్రీలపైన నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు. ఈ ఏడాది ఎండల తీవ్రత అధికంగా ఉంటుందని ఇప్పటికే భారత వాతావరణ శాఖ ఔట్లుక్ రిపోర్టు సూచించింది. ఈ వారంలో చాలా జిల్లాల్లో సాధారణం కన్నా 1 నుంచి 1.5 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ శాస్త్రవేత్తలు చెబుతున్నారు.

**మూడో వారం కంటే ముందే**
మార్చి నెలలో సాధారణంగా మూడో వారం తరువాత ఎండల తీవ్రత ఎక్కువగా పెరుగుతుంది. దీనికి భిన్నంగా ఈ ఏడాది మొదటి వారమే సూర్యుడు జనాలకు చుక్కలు చూపిస్తున్నాడు. మార్చి 20లోపు గత పదేళ్లలో అత్యధికంగా 2022 మార్చి 18న నల్గొండలో 43.5, భద్రాచలంలో 42.8 డిగ్రీల సెల్సియస్ డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

**జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి**
ఎండల తీవ్రత నుంచి రక్షణకు జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ ప్రభుత్వానికి, ప్రజలకు కీలకంగా సూచించింది. మధ్యాహ్నం పూట ఆరుబయటకు రాకుండా నీడపట్టున మాత్రమే ఉండాలని, సమయానికి తగినంత నీరు తాగాలని పేర్కొంది. ఎండ తీవ్రతకు వృద్ధులు, చిన్నారులు, అనారోగ్యంతో ఉన్నవారు ఎక్కువగా ప్రభావితమయ్యే అవకాశం ఉన్నందున చల్లని ప్రాంతాల్లో సేదతీరాలని సూచించింది. ఆరెంజ్ హెచ్చరికలు ఉన్న జిల్లాలు (40 డిగ్రీలకు పైన ఉష్ణోగ్రతలు) ఇవే : భద్రాద్రి కొత్తగూడెం, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట.
27 జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు (40 డిగ్రీల లోపు) : పైన 6 జిల్లాలు మినహా మిగిలిన 27 జిల్లాలకు శుక్రవారం అధికారులు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ చేశారు. వీటిలో మహబూబాబాద్, కుమురం భీం ఆసిఫాబాద్, జగిత్యాల, మంచిర్యాల, జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లో 39.5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే ఛాన్స్ ఉన్నట్లు తెలిపారు.

**కరెంట్ బిల్లు తక్కువగా రావాలంటే**
ఈ సీజన్?లో ప్రజలు కూలర్లు, ఏసీల వినియోగానికి పోటీ పడటం సహజమే. ప్రభుత్వం గృహజ్యోతి పథకం కింద తెల్ల రేషన్?కార్డుదారులకు నెలకు 200 యూనిట్ల వరకు జీరో బిల్లులు జారీ చేసి ఖర్చును భరిస్తోంది. ఇంతకంటే ఒక్క యూనిట్? ఎక్కువైనా మొత్తం బిల్లు కచ్చితంగా చెల్లించాల్సిందే. అందువల్ల పరిమితి మించకుండా వేసవిలో వేడి నుంచి ఉపశమనం పొందే ఏసీ, కూలర్, ఫ్యాన్?లను జాగ్రత్తగా వినియోగిస్తే ఇటు ఎండ నుంచి, అటు కరెంటు బిల్లు నుంచి తప్పించుకోవచ్చు మరి.

## కుప్పకూలిన ఫైటర్ జెట్

- ఇద్దరు పైలట్లు మృతి

**టి మీడియా ,మార్చి 6 , న్యూఢిల్లీ:**



అస్సాంలోని కర్బీ అంగ్లాంగ్ జిల్లాలో జరిగిన సుఖోయ్-30 ఎంకేఐ ఫైటర్ జెట్కూలిపోయిన ఘటనలో భారత వైమానిక దళానికి చెందిన ఇద్దరు పైలట్లు మరణించారు. రష్యాకు చెందిన విమానం అదృశ్యమైన ఒక రోజు తర్వాత, స్క్వాడ్రన్ లీడర్ అనుజ్, ఫ్లైట్ లెఫ్టినెంట్ పూర్వేష్ దురాగ్కర్ మరణించినట్లు ఐఏఎఫ్ శుక్రవారం ధృవీకరించింది. గురువారం జోర్హాట్ ఎయిర్బేస్నుంచి శిక్షణా విమానం బయలుదేరిన కొద్దిసేపటికే రాడార్ నుంచి అదృశ్యమైంది. గురువారం రాత్రి 7:42 గంటలకు విమానంతో కమ్యూనికేషన్ తెగిపోయిందని అధికారులు వెల్లడించారు. జోర్హాట్ వైమానిక స్థావరం నుంచి దాదాపు 60 కిలో మీటర్ల దూరంలో ఈ ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం తెల్లవారుజామున 1 గంటలకు, గురువారం రాడార్ నుండి అదృశ్యమైన సుఖోయ్-30 ఎంకేఐకూలిపోయిందని ఐఏఎఫ్ ధృవీకరించింది. పైలట్లు మృతి పట్ల ఐఏఎఫ్ సిబ్బంది సంతాపాన్ని వ్యక్తం చేశారు.ఈ దుఃఖ సమయంలో మృతుల కుటుంబానికి అండగా నిలుస్తామని ఐఏఎఫ్ ప్రకటించింది. సుఖోయ్-30 ఎంకేఐ అనేది రష్యన్ విమానాల తయారీ సంస్థ సుఖోయ్ అభివృద్ధి చేసిన రెండు సీట్ల మల్టీరోల్ లాంగ్-రేంజ్ ఫైటర్ జెట్. దీనిని ఇప్పుడు ఐఏఎఫ్ కోసం హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ లైసెన్స్తో నిర్మించింది. ఐఏఎఫ్ 260 కి పైగాజెట్ల సముదాయాన్ని నిర్వహిస్తోంది. 2024 జూన్లో మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో సుఖోయ్ యుద్ధ విమానం కూలిపోయింది. 2023 జనవరిలో గ్వాలియర్ వైమానిక స్థావరం నుండి బయలుదేరిన తర్వాత మరో సుఖోయ్-30 జెట్ కూలిపోయింది.

## ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

- మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి

**టీ మీడియా, మార్చి 6, కొల్లాపూర్ :**



నాగర్కర్నూల్ జిల్లా కొల్లాపూర్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని మున్సిపల్ చైర్మన్ రెడ్డి జ్యోతి( తెలిపారు. శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 19వ వార్డులో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డిఆధ్వర్యంలో మార్చి 6 నుంచి జూన్ 12 వరకు నిర్వహించే ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని కొల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 19 వార్డుల్లో చేపడుతున్నట్లు తెలిపారు.ప్రతి రోజు ఒక వార్డులో టెంకాయ కొట్టి పూజలు చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ, చెత్తాచెదారం తొలగించడం, మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి కాలువలను శుభ్రం చేయడం ప్రధాన లక్ష్యమని చెప్పారు. స్వయంగా చీపురు పట్టి శుభ్రత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షేక్ రహీం బాషా, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, కౌన్సిలర్లు కాటమోని లహరి, బోరెల్లి మహేష్, కర్నే శివ, పెబ్బేటి శేఖర్, పసుల సుజాతతో పాటు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ రాజయ్య మృతి

**టీ మీడియా, మార్చి 6, ముత్తారం:**



ముత్తారం మాజీ ఎంపీటీసీ, కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మల్యాల రాజయ్య శుక్రవారం ఉదయం గుండెపోటుతో ఆకస్మిక మరణం చెందారు. కుటుంబ సభ్యులు స్థానికుల కథనం రాజయ్య ఉదయం గుండె నొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలపడంతో హుటాహుటిన దగ్గర్లోని ప్రైవేట్ వైద్యునికి చూపించగా అతను వెంటనే పెద్ద పెల్లికి వెళ్లాలని తెలుపటంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతుండగా, మెరుగైన వైద్యం కోసం వైద్యుల సూచనల మేరకు కరీంనగర్ కు రాజయిన తరలిస్తుండగా మార్గమధ్యలోని మృతి చెందినట్లు తెలిపారు.రాజయ్య మృతి తెలుసుకున్న రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనుబాబు. ముత్తారం మాజీ జెడ్పిటిసి లు చొప్పరి సదానందం, నాగినేని జగన్ మోహన్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ, ముత్తారం మాజీ సర్పంచ్ తూటి రజిత రఫీ, పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంతాపం వ్యక్తం చేశారు. రాజయ్య మృతి కుటుంబ సభ్యులకే కాకుండా కాంగ్రెస్ పార్టీ కూడా తీరని లోటని మంత్రి తెలిపారు.




## ప్రధానిగా చేయడమే లక్ష్యంగా ముందుకెళ్దాం

- సమావేశంలో ఎమ్మెల్యే ,డిసిసి అధ్యక్షులు

**టీ మీడియా,మార్చి 6,వనపర్తి బ్యూరో :**
భావి భారత ప్రధానిగా రాహుల్ గాంధీని చేసేంతవరకు విశ్రమించకూడదని, ప్రతి ఒక్కరం సంఘటితంగా పనిచేసి క్షేత్రస్థాయి నుంచి కాంగ్రెస్ ని బలోపేతం చేయాలని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి , జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి పేర్కొన్నారు.శుక్రవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు.ఈ నెల 9వ తేదీ నుంచి 16 వ తేదీ వరకు బూత్ స్థాయి కమిటీ, వార్డ్ కమిటీ, గ్రామ కమిటీ, మండల కమిటీ, పట్టణ కమిటీల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ గతంలో మాదిరి కాకుండా ప్రస్తుతం బూతు అధ్యక్షుడిని కూడా నియమిస్తుందన్నారు.ఓటు హక్కు ఉన్న బూతులోనే అక్కడి నాయకుడు బూతు అధ్యక్షుడిగా వ్యవహరిస్తాడని ఉదాహరణకు వనపర్తి ఎమ్మెల్యేకి మంగంపల్లిలో ఓటు హక్కు ఉందని ఓటు హక్కు ఉన్న బూత్ కి ఎమ్మెల్యే బూత్ అధ్యక్షుడిగా ఉంటారని తెలిపారు.వీటితోపాటు ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విభాగాలను సైతం ఏర్పాటు చేస్తారనిఅలాగే ఎన్ఎస్యుఐ సంఘాన్ని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.కాంగ్రెస్ మహిళా విభాగం కూడా ఎన్నుకోబడుతుందని తెలిపారు. అభిమానులు కార్యకర్తలు నాయకులు ప్రతి ఒక్కరుచిత్తశుద్ధితో పనిచేయాలన్నారు.కాంగ్రెస్ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి సముచిత స్థానం లభిస్తుందని ఎవరు కూడా నిరాశ చెందకుండా పని చేయాలని సూచించారు.ఈ పత్రిక సమావేశంలో వనపర్తి మార్కెట్ యార్డ్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, వనపర్తి మున్సిపల్ చైర్మన్ మాధవి రమేష్, వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి, కౌన్సిలర్లు మాజీ పౌష్ ని కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటీ గార్డ్ హఠాన్మరణం



**టి మీడియా ,మార్చి 6 ,వేములవాడ :**
వేములవాడ మున్సిపాలిటీ పరిధిలోని శాత్రాజుపల్లికి చెందిన ప్రశాంత్ గురువారం రాత్రి అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యాడు. దీంతో కంగారుపడిపోయిన కుటుంబసభ్యులు హుటాహుటిన స్థానిక ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అందించిన వైద్యులు.. పరిస్థితి విషమంగా ఉందని మెరుగైన వైద్యం కోసం కరీంనగర్ తీసుకెళ్లాలని సూచించారు. దాంతో రాత్రికి రాత్రే కరీంనగర్ తరలించారు. కానీ లాభం లేకుండాపోయింది. అక్కడే చికిత్స పొందుతూ ప్రాణాలు వదిలాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## సాయిరాం కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**టీ మీడియా, మార్చి 6, వనపర్తి బ్యూరో :**



ధ్యారపోగు సాయిరామ్ కొన్నేళ్లుగా సీనియర్ అసిస్టెంట్ గా మునిసిపాలిటీ లో పనిచేస్తూ అనారోగ్య కారణాల వల్ల మరణించారు.సాహితీ కళా వేదిక వనపర్తి జిల్లా అధ్యక్షులు పలుస శంకర్ గౌడ్ కౌన్సిలర్ మదన్ ,కవి జనజ్వాల, గంధం నాగరాజు,బందారు శ్రీనివాస్ కలసి శుక్రవారం సాయిరాం పార్థివ దేహానికీ నివాళులు అర్పించారు. శంకర్ గౌడ్ మాట్లాడుతూ సాయిరామ్ ఎపుడు చిరు నవ్వుతో పలికరించెవాడని, మరణం షాక్ కు గురిచేసిందన్నారు. కుటుంబ యాజమని చనిపోవడంవల్ల కుటుంబానికి కొలుకొని సమస్యలలో పడిపోయింది. ప్రభుత్వ సాయిరాం కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు. కుటుంబంలో ఒకరికి మున్సిపాలిటీలో ఉద్యోగం కల్పించాలని కొరారు.మున్సిపాలిటీ అధికారులు చోరువచూపించి సాయిరాం కుటుంబాన్ని ఆదుకోవాలన్నారు.

# అమెరికా అనుమతితోనే... చమురు కొనాలా...?

**రూపంలో విమర్శలు చేశారు. "ట్రంప్ కొత్త ఆట, ఢిల్లీ మిత్రుడికి చెప్పాడు, పుతిన్ నుంచి చమురు తీసుకోండి, కానీ ఎంతకాలం? ఇదే అమెరికా బ్లాక్‌మెయిల్" అంటూ ఆయన వ్యాఖ్యానించారు.**

### అలాంటి పరిస్థితి వచ్చిందా

మరో కాంగ్రెస్ ఎంపీ మనీశ్ తివారీ కూడా ఈ అంశంపై కేంద్రాన్ని ప్రశ్నించారు. అమెరికా నుంచి వచ్చిన ప్రకటన భాషను ఆయన తీవ్రంగా విమర్శించారు. "30 రోజుల మినహాయింపు ఇస్తున్నాం" అనే విధంగా అమెరికా మాట్లాడటం నూతన సామ్రాజ్యవాద ధోరణిని ప్రతిబింబిస్తోందని అన్నారు. భారత్ తన ఇంధన అవసరాలను తీర్చుకోవడానికి అమెరికా అనుమతి తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందా?" అని ఆయన ప్రశ్నించారు.

- కేంద్రం క్లారిటీ ఇవ్వాలని డిమాండ్

భారత్ ప్రభుత్వం ఈ అంశంపై మౌనం పాటించడం కూడా ఆందోళన కలిగిస్తోందని మనీశ్ తివారీ పేర్కొన్నారు. సాధారణంగా ఎక్కువగా మాట్లాడే కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో మాత్రం స్పందించకపోవడం ఆశ్చర్యకరమని అన్నారు. దేశ సార్వభౌమాధికారానికి ఇది సంబంధించిన అంశమని, కేంద్రం దీనిపై స్పష్టత ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

- ఢిల్లీలో నిజంగా ప్రభుత్వం ఉందా

కాంగ్రెస్ మరో సీనియర్ నేత రణదీప్ సింగ్ సుర్జేవాలా కూడా ఈ విషయంపై తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ ప్రభుత్వం భారత్ స్వతంత్రతను రోజూ రాజీ పడుతోందని ఆయన ఆరోపించారు. చమురు ధరలు పెరుగుతున్న సమయంలో, అలాగే హర్మూజ్ జలసంధి సమస్యల కారణంగా సరఫరాలు ప్రభావితమవుతున్న పరిస్థితిలో భారత్ తన ఇంధన అవసరాల కోసం నిర్ణయాలు స్వతంత్రంగా తీసుకోవాలని ఆయన పేర్కొన్నారు. మొదట అమెరికా భారత్‌కు రష్యా చమురు కొనొద్దని చెప్పిందని, తర్వాత 30 రోజులపాటు కొనుగోలు చేయడానికి అనుమతి ఇస్తోందని సుర్జేవాలా వ్యాఖ్యానించారు. ఈ పరిణామాలు చూస్తుంటే ఢిల్లీలో నిజంగా ప్రభుత్వం ఉందా? అన్న సందేహం కలుగుతోందని ఆయన విమర్శించారు.

ఈ వ్యాఖ్యల నేపథ్యంలో అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ చేసిన ప్రకటన ప్రాధాన్యం సంతరించుకుంది. గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతల కారణంగా, ముఖ్యంగా హోర్ముజ్? ద్వారా జరిగే చమురు రవాణా అంతరాయం కలగడంతో తాత్కాలిక చర్యగా ఈ వేవర్ ఇచ్చినట్టు ఆయన తెలిపారు. ప్రపంచ మార్కెట్‌లో చమురు సరఫరా అంతరాయం కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్టు అమెరికా పేర్కొంది. ప్రస్తుతం సముద్రంలో నిలిచిపోయిన రష్యా చమురు సరఫరా కొనసాగేందుకు మాత్రమే ఈ 30 రోజుల మినహాయింపు వర్తిస్తుందని స్పష్టం చేసింది. ఈ తాత్కాలిక నిర్ణయం వల్ల రష్యాకు పెద్దగా ఆర్థిక లాభం ఉండదని కూడా అమెరికా అధికారులు పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేపట్టిన ఇంధన విధానాల వల్ల అమెరికాలో చమురు, వాయు ఉత్పత్తి రికార్డు స్థాయికి చేరుకుందని స్కాట్ బెసెంట్ తెలిపారు. భారత్ అమెరికాకు కీలక భాగస్వామి దేశమని, భవిష్యత్తులో అమెరికా నుంచి చమురు కొనుగోళ్లు పెంచుతుందని తమకు నమ్మకం ఉందని ఆయన పేర్కొన్నారు. మరోవైపు పశ్చిమాసియా ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరగడం, ముఖ్యంగా ఇరాన్ చర్యల వల్ల ప్రపంచ ఇంధన మార్కెట్లపై ఒత్తిడి పెరిగిందని అమెరికా వర్గాలు చెబుతున్నాయి. ఈ పరిస్థితుల్లో ప్రపంచ మార్కెట్‌కు చమురు సరఫరా నిలిచిపోకుండా ఉండేందుకు తాత్కాలికంగా భారత్‌కు ఈ సడలింపు ఇచ్చినట్టు వివరించాయి.

# ప్రజాపాలన - ప్రగతికి సరికొత్త బాట

సరిచేయాలని ఆదేశించారు. అవసరమైతే లోపభూయిష్టమైన నిర్మాణాలను తొలగించి, కొత్తగా నిర్మించాలని సూచించారు. ఏ అధికారి హయాంలో ఈ పొరపాట్లు జరిగాయో రికార్డుల్లో నమోదు చేసి, వారిని బాధ్యులను చేయాల్సిన అవసరం ఉందని కలెక్టర్లకు స్పష్టం చేశారు.

### అటవీ - రెవెన్యూ సరిహద్దు వివాదాలకు ముగింపు

ఉమ్మడి జిల్లాలో ఏళ్ల తరబడి అపరిష్కృతంగా ఉన్న అటవీ మరియు రెవెన్యూ భూముల వివాదాలను పరిష్కరించేందుకు ఈ 99 రోజుల ప్రణాళికను వేదికగా చేసుకోవాలని మంత్రి సూచించారు. కొత్తగూడెం, సత్తుపల్లి, ఇల్లెందు, వైరా వంటి నియోజకవర్గాల్లోని పలు గ్రామాల్లో ఈ సమస్య తీవ్రంగా ఉందని, దీనివల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తు చేశారు. కలెక్టర్లు, డి.ఎఫ్.ఓలు మరియు రెవెన్యూ యంత్రాంగం ఉమ్మడిగా క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి, సరిహద్దులను ఖరారు చేయాలన్నారు. ఈ ప్రక్రియలో ఎక్కడా జాప్యం జరగకుండా నూటికి నూరు శాతం పరిష్కారం చూపాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని అధికారులను ఆదేశించారు.

### ప్రజాప్రతినిధులకు ప్రత్యేక శిక్షణ

కొత్తగా ఎన్నికైన సర్పంచులు, కౌన్సిలర్లు, మేయర్లు మరియు చైర్మన్లకు పాలనాపరమైన అంశాలపై పూర్తిస్థాయి అవగాహన కల్పించేందుకు ఈ నెల 12న ఉమ్మడి జిల్లా స్థాయిలో ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. అనుభవజ్ఞులైన అధికారులతో ఈ శిక్షణ ఇప్పించడం ద్వారా, గ్రామాల్లో నిధుల వినియోగంపై వారికి స్పష్టత వస్తుందన్నారు. ముఖ్యంగా గత రెండేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న పంచాయతీ నిధులు ఇప్పుడు విడుదలవుతున్నాయని, వాటిని గ్రామాభివృద్ధికి పారదర్శక పద్ధతిలో ఖర్చు చేసేలా విలేజ్ సెక్రటరీలతో కలిసి పని చేయాలని సూచించారు.

### సాగు పద్ధతుల్లో మార్పు

వ్యవసాయ రంగంలో రైతులు విచక్షణారహితంగా వాడుతున్న ఎరువులు, పురుగుమందుల ప్రభావం భూసారంపై పడుతోందని మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి రైతుకూ భూసార పరీక్షలు, పంట మార్పిడి విధానంపై అవగాహన కల్పించాలన్నారు. అధికారులే నేరుగా రైతుల వద్దకు వెళ్లి ఆధునిక సాంకేతికతను వివరించాలని, అవసరమైతే ఇతర ప్రాంతాల్లోని ఆదర్శ సాగు పద్ధతులను పరిశీలించేందుకు ప్రభుత్వ ఖర్చుతో రైతులకు క్షేత్ర పర్యటనలు ఏర్పాటు చేయాలని వ్యవసాయ అధికారులకు సూచించారు.

### పార్టీలకు అతీతంగా సేవ

ఎన్నికల సమయంలో రాజకీయాలు ఉన్నా, గెలిచిన తర్వాత ప్రజాప్రతినిధులందరూ ప్రజల కోసమే పని చేయాలని మంత్రి ఉద్ఘాటించారు. ఈ అభివృద్ధి ప్రణాళికలో అధికార, ప్రతిపక్ష పార్టీలనే భేదం లేకుండా అందరినీ భాగస్వాములను చేయాలన్నారు. ముఖ్యంగా విద్య, వైద్యం, వ్యవసాయ రంగాల్లో అధికారులు మరింత శ్రద్ధ వహించి ప్రభుత్వ ఆలోచనలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఉమ్మడి జిల్లా కలెక్టర్లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మరియు వివిధ శాఖల ఉన్నతాధికారులు, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్లు, చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

## సెలవు నిరాకరించిన అధికారి..

- ప్యాంటు విప్పిన రైల్వే ఉద్యోగి



**టి మీడియా ,మార్చి 6 , లక్నో:**

రైల్వేలో లోకో పైలట్‌గా పని చేస్తున్న వ్యక్తి పైల్స్‌తో బాధపడుతున్నాడు. దీనికి సర్జరీ చేయించుకున్నాడు. కోలుకోకపోవడంతో సెలవు పొడిగించాలని కోరాడు. అధికారి నిరాకరించడంతో తన పరిస్థితిని వివరించేందుకు ప్యాంటు విప్పి చూపించాడు. ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలో ఈ సంఘటన జరిగింది. రైల్వేలో లోకో పైలట్‌గా రాజేష్ మీనా పని చేస్తున్నాడు. చాలా కాలంగా పైల్స్‌తో అతడు బాధపడుతున్నాడు. ఫిబ్రవరి 22న లక్నోలోని ఆసుపత్రిలో సర్జరీ చేయించుకున్నాడు. దీని కోసం ఫిబ్రవరి 28 వరకు సెలవు పొందాడు.

కాగా, రాజేష్ మీనాకు మంజూరు చేసిన సెలవులు ముగిశాయి. అయితే పైల్స్‌కు చేసిన సర్జరీ గాయం మానలేదు. దీంతో సెలవు పొడిగింపు కోసం రైల్వే హెల్త్ యూనిట్‌ను అతడు సంప్రదించాడు. పరీక్షించిన వైద్యులు మరింత విశ్రాంతి అవసరమని అంగీకరించారు. ఉన్నతాధికారుల నుంచి 'సిక్ మెమో' పొందాలని సూచించారు. మరోవైపు సెలవు పొడిగింపు కోసం క్రూ కంట్రోలర్‌తో పాటు చీఫ్ క్రూ కంట్రోలర్ అయిన రతన్ కుమార్‌ను రాజేష్ మీనా సంప్రదించాడు. పైల్స్ సర్జరీ పత్రాలు, ప్రిస్క్రిప్షన్లు, ల్యాబ్ నివేదికలు, డ్రెస్సింగ్‌లతో సహా అన్నింటిని ఆధారాలుగా అధికారికి చూపించాడు. అయినప్పటికీ సెలవు మెమో ఇవ్వడానికి ఆ అధికారి నిరాకరించాడు. దీంతో ఆగ్రహించిన రాజేష్ మీనా ప్యాంటు విప్పి పైల్స్ సర్జరీ గాయాన్ని ఆ అధికారికి చూపించాడు. కాగా, యూనియన్ నేత జోక్యంతో చివరకు రాజేష్ మీనాకు సెలవు పొడిగింపు మంజూరైంది. అయితే ఈ సంఘటనపై రైల్వే లోకో పైలట్స్ సంఘం ఆగ్రహం వ్యక్తం చేసింది. అనారోగ్యం నేపథ్యంలో సెలవు పొడిగింపు కోరిన రైల్వే ఉద్యోగిని అవమానించిన ఆ అధికారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేసింది. రాజేష్ మీనా అనుచరుడు రికార్డ్ చేసిన ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

## సంగేమయ్య కు నివాళి అర్పించిన సిపిఐ నేతలు



**టీ మీడియా, మార్చి 6, కొల్లాపూర్ :**

కొల్లాపూర్ మండలంలోని సింగోటం గ్రామంలో భూస్వాములకు వ్యతిరేకంగా జరిగిన అనేక వర్గ పోరాటాల్లో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ సీనియర్ నాయకులు సింగోటం మాజీ సర్పంచ్ ఎం కృష్ణయ్య తండ్రి మండ్ల సంగీమయ్య మృతి చెందడం జరిగింది . ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు సింగోటం మాజీ సర్పంచ్ ఆర్ ఇందిరా సిపిఐ కోడేరు మండల పార్టీ కార్యదర్శి తప్పెట కిరణ్ కుమార్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రజానాట్యమండలి సీనియర్ నాయకులు ఎం గోపాల్ సిపిఐ నాయకులు లక్ష్మీనారాయణ చందు బాలయ్య గౌడ్ నరసింహ ఎం కృష్ణయ్య గుడిసె వెంకటస్వామి మల్లయ్య డి పవన్ ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు శివకృష్ణ ప్రజా కళాకారుడు గుడిసె శివలింగం అనేకమంది సిపిఐ కార్యకర్తలు వారి బంధువులు , సింగోటం గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ~సీనియర్ అసిస్టెంట్ మృతి

- నివాళులర్పించిన వెంకటేష్



**టీ మీడియా, మార్చి 6, వనపర్తి బ్యూరో :**

మున్సిపల్ డిపార్ట్మెంట్ సీనియర్ అసిస్టెంట్ ద్యారపోగు సాయిరాం బ్రెయిన్ స్ట్రోక్ తో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న 21 వ వార్డు నాయకులు వనపర్తి జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ మెంబర్ ద్యారపోగు వెంకటేష్, శేఖర్, గంధం కార్తీక్,గొర్ల రాములు , పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. కుటుంబానికి మనోధైర్యం కల్పించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేయడం జరిగింది.

## ఉచిత వైద్య శిబిరం




**టీ మీడియా ,మార్చి 6 ,టేక్మాల్ ప్రతినిధి:**

మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలోని చంద్రు తాండ గ్రామపంచాయతీలో ప్రజల ఆరోగ్య సంక్షేమమే ధ్యేయంగా సర్పంచ్ శ్రవంతి సర్ధార్ ఆధ్వర్యంలో మల్లారెడ్డి హాస్పిటల్ వైద్యుల బృందం సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. గ్రామ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరంలో వందలాది మంది గ్రామస్థులు పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ సందర్భంగా వైద్యులు రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సమస్యలను గుర్తించి,నాణ్యమైన వైద్యం అందించిన మల్లారెడ్డి హాస్పిటల్ బృందానికి , ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన సర్పంచ్ శ్రవంతి సర్ధార్ కి గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఆదివారం మల్లారెడ్డి హాస్పిటల్‌కు ఉచిత బస్సు సౌకర్యం వైద్య శిబిరం కొనసాగింపుగా, గ్రామస్థుల ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరచే లక్ష్యంతో సర్పంచ్, పాలక వర్గం మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. వచ్చే ఆదివారం (మార్చి 9, 2026) ఉదయం 6:00 గంటలకు గ్రామ ప్రజలను ఉచిత బస్సు సౌకర్యం ద్వారా మల్లారెడ్డి హాస్పిటల్‌కు తరలించి, అక్కడ నిష్ణాతులైన వైద్యులతో మరిన్ని పరీక్షలు చేయించనున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు గ్రామపాలక వర్గం సభ్యులు పాల్గొన్నారు.

## నాన్నా ..నవభారతాన్ని నిర్మించండి



**టి మీడియా ,మార్చి 6 , హైదరాబాద్ బ్యూరో :**

'నేటి యువతలో దాగి ఉన్న ప్రతిభకు, నైపుణ్యాలకు మీవంటి వారి విజ్ఞానం, అనుభవం తోడైతే ఓ నవభారతాన్ని నిర్మించవచ్చు. ఇది నా నమ్మకం. ఇదే నా అభిలాష' ఇది మావోయిస్టు అగ్రనేత గణపతిపై ఆయన కుమారుడు వాసుదేవరావుకు ఉన్న ఆకాంక్ష. గణపతి లొంగిపోవాలంటూ పరోక్షంగా వాసుదేవరావు పేరుతో విడుదలైన ఓ ఆడియో వైరల్‌గా మారింది. గురువారం ఉదయం నుంచి సోషల్ మీడియా వేదికలపై ఆ ఆడియో చక్క ర్లు కొట్టింది. అమెరికాలో ఉంటున్న గణప తి కుమారుడైన వాసుదేవరావు.. తన తండ్రిని ఇంటికి ఆహ్వానిస్తున్నట్టు ఆ ఆడియోలో స్ప ష్టంగా ఉన్నది. దేశంలో ఒకప్పటి పరిస్థితులు ఇప్పుడు లేవని.. చాలా మార్పులు చోటుచేసుకున్నాయని ఆ ఆడియోలో వాసుదేవరావు చెప్పారు. తన తండ్రి నైపుణ్యం దేశానికి అత్యవసరమని, నేటి యువత ఆలోచనలకు తన తండ్రి నైపుణ్యం తోడైతే.. మన దేశం అగ్రగామిగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. వాసుదేవరావు తన తండ్రి కోసం తహతహలాడుతూ రాసినట్టుగా ఉన్న ఆ ఆడియోలో ఉన్న అంశాలు ఆయన మాటల్లోనే కింది విధంగా ఉన్నాయి.

**నాన్న అని మొదటిసారి సంబోధిస్తున్న**

'తండ్రి ప్రేమను తెలిసిన వాని మాటలు ఒకలా ఉంటాయి. తండ్రి ప్రేమ తెలియని వాని మాటలు మరోలా ఉంటాయి. కానీ, తండ్రి కోసం ఎదురుచూసే నా లాంటి వాని భావాలు ఎలా ఉంటాయి?. నాకు ఊహ తెలిసిన తర్వాత మొదటిసారిగా మిమ్మల్ని నాన్నా అని సంబోధిస్తూ మొదలు పెడుతున్నా. ఓ మారుమూల గ్రామంలో, ఓ దిగువ మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన మీరు, మీకున్న మేధాశక్తితో 12 రాష్ట్రాలకు మీ సామ్రాజ్యాన్ని విస్తరించి, మీ పంథాలో సేవ చేస్తూ.. మావోయిజం అంటే గణపతి, గణపతి అంటే మావోయిజం అనేంతలా ఎదిగి సమాంతర ప్రభుత్వమే నడుపడమంటే అది సామాన్యమైన విషయం కాదు. మీ ప్రయాణంలో ఎంతో కఠోర శ్రమ ఉండి ఉండవచ్చు.

# అభివృద్ధి పనులపై దృష్టి సారించాలి

**శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి**




**టీ మీడియా,మార్చి 6, వనపర్తి బ్యూరో :**

ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశంలో పాల్గొని పలు అంశాలను సభ దృష్టికి తీసుకువచ్చిన వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి. మహబూబ్నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక సన్నాహక సమావేశాలలో శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పాల్గొని పలు అంశాలను ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహం, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు చిన్నారెడ్డి, మహబూబ్నగర్ శాసనసభ్యులు ఎన్ ఎం శ్రీనివాస్ రెడ్డి,వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి,దేవరకద్ర శాసనసభ్యులు మధుసూదన్ రెడ్డి,అచ్చంపేట శాసన సభ్యులు చిక్కుడు వంశీకృష్ణ,మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఊబేదుల్ల కోత్వాల్,రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి, ఐదు జిల్లాల కలెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు. అటవీ శాఖకు సంబంధించిన చిన్న సమస్యల పైన అధికారులు ప్రత్యేక దృష్టి సారించకపోవడంతో అవి ఏళ్ల తరబడిగా అపరిష్కృతంగానే ఉంటున్నాయని ఆయన మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. జిల్లా హాస్పిటల్స్ లో అత్యవసర వైద్య సేవల కోసం వచ్చే వారిని హైదరాబాద్ సిఫారసు చేస్తున్నారని ఆస్పత్రులలో కావలసిన అన్ని సదుపాయాల ఏర్పాటు కోసం మంత్రి దృష్టి సారించారని ఆయన కోరారు. సమృద్ధిగా యూరియా ఉన్న చిన్న చిన్న సమస్యలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆన్లైన్ బుకింగ్ లాంటి వాటిపై వ్యవసాయ శాఖ అధికారులు దృష్టి సారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి బేస్మెట్ లు నిర్మించుకున్న లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో పూర్తిస్థాయి అవగాహన లేదని లబ్ధిదారులకు అందుకు సంబంధించిన అవగాహన కల్పించేలా చూడాలని ఆయన సూచించారు. వ్యవసాయానికి సంబంధించి విద్యుత్ సరఫరాలో కొన్ని ప్రాంతాల్లో ఒకలాగా మరికొన్ని ప్రాంతాల్లో ఇంకోలా ఉందని అలాంటి సమస్యలేకుండా సంబంధిత అధికారులుప రిష్కరించాలన్నారు. ప్రజా రవాణాలకు సంబంధించి ఆటోలలో ఇతరత్రా రవాణా వాహనాలలో ఎక్కువమందిని కూర్చోబెట్టడం వల్ల ప్రమాదాలు జరిగిన సమయంలో ఎక్కువమంది ప్రాణాలు కోల్పోతున్నారని అర్టిఓ అధికారులు దృష్టి సారించి ప్రమాదాల నివారణ పై చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో అభివృద్ధి పనులపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని ఆయన సూచించాం

## ఎల్పీజీ సరఫరాపై కీలక నిర్ణయం

- ప్రత్యేక ఆదేశాలు జారీ



**టి మీడియా ,మార్చి 6 , న్యూఢిల్లీ:**

గృహ వినియోగదారుల ఎల్పీజీ సరఫరాకు అంతరాయం లేకుండా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. దేశంలోని మూడు ప్రభుత్వ రంగ చమురు మార్కెటింగ్ కంపెనీలు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, భారత్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్, హిందూస్తాన్ పెట్రోలియం కార్పొరేషన్ లిమిటెడ్‌లకు కేంద్ర ప్రత్యేక ఆదేశాలు జారీ చేసింది. ప్రధానంగా గృహ వినియోగదారులకే ఎల్పీజీ సరఫరా చేయాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కమర్షియల్, ఇండస్ట్రియల్, పెట్రోకెమికల్ రంగాలకు ఎల్పీజీ సరఫరాలపై పరిమితులు విధించింది. ఎల్పీజీ సరఫరాపై( కేంద్ర ప్రభుత్వం తాత్కాలిక పరిమితులు విధించినట్లు పేర్కొంది. ప్రస్తుతం ఎల్పీజీ దిగుమతుల్లో ఏర్పడిన అంతరాయాల దృష్ట్యా నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతలు, చమురు, ద్రవీకృత వాయువు వాణిజ్యానికి కీలకమైన కారిడార్ అయిన హోర్ముజ్ జలసంధితో సహా ప్రపంచ ఇంధన సరఫరాలు, షిప్పింగ్ మార్గాలకు సంభావ్య అంతరాయాలపై ఆందోళనలను లేవనెత్తిన నేపథ్యంలో కేంద్ర నిర్ణయం తీసుకుంది. ఎల్పీజీ ఉత్పత్తి చేయడానికి ఉపయోగించే రెండు ప్రాథమిక భాగాలు ప్రొపేన్, బ్యూటేన్‌లను పెట్రోకెమికల్ ఉత్పత్తికి మళ్లించవద్దని కూడా ఈ ఆర్డర్ శుద్ధి కర్మాగారాలను నిర్దేశిస్తుంది. ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన వంటి కార్యక్రమాల కింద లక్షలాది కుటుంబాలు ఎల్పీజీకి మారడంతో గత దశాబ్దంలో భారతదేశంలో వంట గ్యాస్ డిమాండ్ బాగా పెరిగింది.

## ప్రజాపాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమం




**టీ మీడియా, మార్చి 6, చిన్నంబావి:**

చిన్నంబావి మండల కేంద్రంలో ప్రజాపాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా శుక్రవారం తొలి రోజు అవగాహన ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీవో రామస్వామి, ఏపీవో ధనుంజయ రాజు, ర్యాలీని ప్రారంభించారు. మార్చి 6 నుంచి జూన్ 12 వరకు చిన్నంబావి మండలంలో వివిధ గ్రామాలలో 99 రోజుల పాటు వివిధ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించి, అర్హులైన వారంతా లబ్ధిదారులుగా మారాలని ఆకాంక్షించారు. అనంతరం మండల అధికారులు విద్యార్థులు, కాలనీ వాసులతో కలిసి ప్రతిజ్ఞ చేపట్టించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సూర్ణ ఆదర్శ్ గౌడ్, మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో పారిశుధ్యం, మంచినీటి వసతి, డ్రైనేజీ వ్యవస్థ, రోడ్ల విస్తరణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు తెలిపారు. అలాగే ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సువర్ణ ఆదర్శ్ గౌడు, తహసిల్దార్ శ్రీనివాస్, ఎంపీఓ రామస్వామి, ఏపీవో ధనుంజయ్ రాజ్, ఆఫీస్ జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు, భీమయ్య, పంచాయతీ ఆపరేటర్ సంపంగి ఈశ్వర్, తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వివిధ గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

## విజయవంతమైన " వైద్య శిబిరం



**టి మీడియా,మార్చి 6,ఎండపల్లి :**

అంబారిపేట, ప్రభుత్వంప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతిప్రాణాలిక' కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అనుభవజ్ఞులైన డాక్టర్ ల తో వైద్య శిబిరం విజయవంతమైంది. ఈ శిబిరాన్ని ఎఎంసి చైర్ పర్సన్ గుండెటి గోపిక జితేందర్,సర్పంచ్ దర్శనాల నరేష్,డిప్యూటీ డిఎండహెచ్ఓ డా. శ్రీనివాస్,కార్యక్రమం లో భాగంగా జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ శిబిరంలో వివిధ విభాగాలకు చెందిన వైద్యులు డా. జావీద్ అలీలి గైనకాలజీ: డా. రూహి మంజూర్.డా.లావణ్య.: డా.సాయి కిరణ్. డా.వికాష్. నేత్ర వైద్యం: డా.నేహా తబస్సుమ్.పాల్గొని రోగులకు ఉచితంగా వైద్య సేవలు అందించారు. సుమారు 259 మంది బాధితులకు వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డా. పి. లవ కుమార్,ఉప సర్పంచ్ శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, సూపర్ వైజర్లు వి.వి. రమణ వల్లి,మనోరమ, స్టాఫ్ నర్సులు సరోజన,విజయ,ఫార్మసిస్టులు నజియా,చంద్రశేఖర్,హెల్త్ అసిస్టెంట్ ఎస్. శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు,ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## చీర్ల చందర్ రాజీనామా పత్రాన్ని ఆమోదించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి

**టీ మీడియా, మార్చి 6, వనపర్తి బ్యూరో :**

ఇటీవల కాంగ్రెస్ పార్టీ బీఫామ్ తో గెలిచి పార్టీ లైన్ తప్పిన మాజీ పట్టణ అధ్యక్షుడు చీర్ల చందర్ పార్టీనీ వద్దనుకొని, రాజీనామా రాసిన పత్రాన్ని ఆమోదించామని, పార్టీకి ఆయనకు ఎలాంటి సంబంధం లేదని శివసేన రెడ్డి వెల్లడించారు. శుక్రవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు శివసేన రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డి తో కలిసి మాట్లాడారు. క్రమశిక్షణ చర్యల్లో భాగంగా, పార్టీ నుండి చీర్ల విజయచందర్ రాజీనామా చేస్తున్నట్లు ఇచ్చిన దరఖాస్తులు ఆమోదించినట్లు వెల్లడించారు. ఇప్పటినుంచి కాంగ్రెస్ పార్టీకి, చీర్ల చందర్ కి ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేశారు.

# సోషల్ మీడియాపై బ్యాన్

### పన్ను ఆదాయాన్ని ఇస్తున్నా విస్మరిస్తోంది

భారతదేశం పురోగతిని సాధిస్తున్న అన్ని రంగాల్లోనూ మెజారిటీ వాటాను కర్ణాటక అందిస్తోందని సీఎం సిద్ధరామయ్య తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి అత్యధిక పన్ను ఆదాయాన్ని కూడా తమ రాష్ట్రమే అందిస్తోందన్నారు. అయినా కర్ణాటక సంక్షేమాన్ని, వికాసాన్ని కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తోందని చెప్పారు. 15వ ఆర్థిక సంఘం తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వ ఆదాయ పంపిణీ ఫార్ములా అన్యాయంగా ఉందని, దీనివల్ల రాష్ట్రానికి ప్రత్యేక గ్రాంట్లు రావడం లేదన్నారు. కేంద్రప్రభుత్వంఅకస్మాత్తుగాజీఎస్టీరేట్లనుహేతుబద్ధీకరించడంతో రాష్ట్ర ఆదాయం ఒక్కసారిగా తగ్గిపోయిందని సీఎం తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కర్ణాటక జీఎస్టీ వసూళ్లు ఏకంగా రూ.10వేల కోట్లు తగ్గిపోయాయని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో ఇవి రూ.15వేల కోట్ల దాకా తగ్గిపోతాయని వెల్లడించారు. ఈ ఒడిదుడుకులు ఎదురైనా, రాష్ట్ర ప్రభుత్వ ఆదాయ సమీకరణ వ్యవస్థ బలంగా ఉండటం వల్ల ఖజానాపై పెద్దగా ప్రభావం పడలేదన్నారు.

### సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ఏర్పాటు

ఈసారి కర్ణాటక బడ్జెట్‌లో టెక్ వికాసం, మౌలిక సదుపాయాల కల్పన, పర్యావరణ సుస్థిరతలకు పెద్దపీట వేశారు. బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్‌తో కలిసి ఏఐ, టెక్ పార్క్‌ను ఏర్పాటు చేస్తామని సీఎం సిద్ధరామయ్య వెల్లడించారు. ఇస్రో, రాష్ట్ర ప్రభుత్వ సంస్థ కియోనిక్స్ కలిసి బెంగళూర్ రోబోటిక్స్ అండ్ ఏఐ ఇన్నోవేషన్ జోన్ పేరుతో ఏఐ క్యాంపస్‌ను నెలకొల్పుతాయన్నారు. కర్ణాటక ఆర్థిక వ్యవస్థకు ఏఐ టెక్నాలజీ, సాంకేతిక వికాసం కూడా కీలకమైందే అని ఆయన తెలిపారు. అందుకే బెంగళూరులో అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ రెండు సెంటర్లను ఏర్పాటు చేయబోతున్నట్లు చెప్పారు. ఇందుకోసం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ బయో ఇన్ఫర్మాటిక్స్ అండ్ అప్లైడ్ బయోటెక్నాలజీ, సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ ప్లాట్‌ఫామ్స్, నాస్కామ్ జట్టుకడతాయని సీఎం పేర్కొన్నారు. ఈ రెండు సెంటర్ల ఏర్పాటుకు రూ.16 కోట్లను వెచ్చిస్తామన్నారు.

### రాష్ట్ర ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతోంది

మహాత్మాగాంధీ ఉపాధిహామీ పథకాన్ని కేంద్ర సర్కారు బలహీనపర్చింది. ఈ పథకంలో కొత్తగా చేసిన మార్పుల వల్ల దాని అమలు రాష్ట్రాలకు పెను భారంగా మారింది. 2023లో అధికారంలోకి వచ్చిన నాటి నుంచి రాష్ట్ర ప్రజల ఆర్థిక భద్రత, సామాజిక సుస్థిరతల కోసం మేం పనిచేస్తున్నాం. ప్రజలకు సార్వత్రిక కనీస ఆదాయం అనే కాన్సెప్ట్ ప్రకారం మా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోంది. దీనివల్ల రాష్ట్ర ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతోంది" అని సీఎం సిద్ధరామయ్య పేర్కొన్నారు.